# స్వర్ణ భారత జ్యోతి
దినపత్రిక

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | ఎడిటర్ - జగన్ గౌడ్ | సంపుటి : 4 | సంచిక : 262 | సోమవారం , డిసెంబరు 8, 2025 | పేజీలు - 4 | వెల : 5/-



## విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న భారత జ్యోతి దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

ఫోన్ నంబర్ 94948 05788


# గోవా నైట్‌క్లబ్‌లో భయానక అగ్నిప్రమాదం



## 25 మంది దుర్మరణం

- అర్ధరాత్రి బిర్చ్ నైట్‌క్లబ్‌లో ఒక్కసారిగా అగ్ని కాళరాత్రి
- బాణసంచా పేలుడుతో క్షణాల్లో మంటలు హాలు మొత్తాన్ని చుట్టుముట్టాయి
- ఇరుకు దారులతో బయటకు రాలేక బాధితులకి చిక్కుబండవు
- బేస్‌మెంట్‌లో ఊపిరాడక పలువురు మృతి చెందిన విషాదకర దృశ్యం
- మృతుల్లో నలుగురు పర్యాటకులు, 14 మంది సిబ్బంది
- క్లబ్ యజమానులు, మేనేజర్‌పై క్రిమినల్ కేసులు - సర్పంచ్ అరెస్ట్
- గోవా ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్రం రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- భద్రతా నిబంధనలు గాలికి వదిలి నిర్వహించిన క్లబ్‌పై తీవ్ర ఆరోపణలు

గోవాలోని అర్పోరా-నగావ్ గ్రామంలో అర్పోరా నది ఒడ్డున ఉన్న బిర్చ్ బై రోమియో లేన్ నైట్‌క్లబ్‌లో శనివారం అర్ధరాత్రి తర్వాత భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 25 మంది దురదృష్టకరంగా మృతి చెందగా, మరో ఆరుగురు గాయపడ్డారు. క్లబ్‌లో ఒక్కసారిగా పెద్దపీట పేలుడు వినిపించడంతో క్షణాల్లోనే మంటలు హాలు మొత్తాన్ని చుట్టుముట్టాయి. డ్యాన్స్ హాల్‌లో దాదాపు వందమంది ఉన్న సమయంలో ప్రమాదం సంభవించడంతో పరిస్థితి తీవ్రాందోళనకరంగా మారింది. మంటల్లో చిక్కుకుని కొందరు, దట్టమైన పొగతో ఊపిరాడక మరికొందరు మృతి చెందారు. మృతుల్లో

(మిగతా 2వ పేజీలో)





## డిసెంబర్ 9ను 'విజయ్ దివస్' ఘనంగా జరపాలి: కేటీఆర్

- తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కీలక రోజు డిసెంబర్ 9
- ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనే కార్యక్రమాలు నిర్వహించాలి
- 60 ఏళ్ల తెలంగాణ ఆశలకు రూపం వచ్చిన రోజు ఇదే: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర నిర్మాణ యాత్రలో అత్యంత కీలకమైన రోజైన డిసెంబర్ 9ను 'విజయ్ దివస్'గా అత్యంత ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ సూచనలు చేశారు. కేసీఆర్ చేపట్టిన 11 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రోజు డిసెంబర్ 9 అని కేటీఆర్ గుర్తుచేశారు. నవంబర్ 29న నిర్వహించిన 'దీక్షా దివస్'ను ఎంత విజయవంతంగా జరిపారో, అదే ఉత్సాహంతో డిసెంబర్ 9న 'విజయ్ దివస్'ను పండుగలా నిర్వహించాలని సూచించారు. 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ దీక్ష రూపు ఇచ్చిందని, ఆ ఘట్టాన్ని తరం తరాలకు గుర్తుండేలా చేసుకోవాల్సిన అవసరం ఉందని

(మిగతా 2వ పేజీలో)


## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు

# సర్వం సిద్ధం

- ప్రపంచ దృష్టి హైదరాబాద్‌పై.. నేడు ప్రారంభం గ్లోబల్ సమ్మిట్
- 3 ట్రిలియన్ లక్ష్యానికి తొలి అడుగు ఈ గ్లోబల్ గ్యాదరింగ్
- అంతర్జాతీయవేదికకు సర్వం సిద్ధం - ఇవాళ నుంచే ప్రపంచ సంబరం

హైదరాబాద్: దేశ స్వాతంత్ర్యానికి వందేళ్ల మైలురాయి అయిన 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. హైదరాబాద్ శివారులోని భారత్ ఫ్యూచర్ సిటీలో సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సు కోసం రూపొందించిన ప్రత్యేక ప్రాంగణం సృజనాత్మకత, ఆధునిక డిజిటల్ సాంకేతికత మేళవింపుతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడింది. దేశ-విదేశాల నుంచి దాదాపు 2 వేల మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. సదస్సును సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభించనున్నారు. ఈసారి సదస్సుకు

(మిగతా 2వ పేజీలో)






## రెండేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని సంబరాలు

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం
- బీఆర్ఎస్ 10ఏళ్లలో ఏం చేసిందో కాంగ్రెస్ రెండేళ్లలో అదే చేసింది
- అవినీతి, ఎమ్మెల్యేల ఫిరాయింపుల్లో కాంగ్రెస్ ముందుందని ఆరోపణ
- 6 గ్యారంటీలు, 420 సబ్‌గ్యారంటీల అమలు ఎక్కడని ప్రశ్న
- కాంగ్రెస్ పాలన కూడా బీఆర్ఎస్ పాలన తరహాలోనే ఉందని వ్యాఖ్య

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో ఏం సాధించిందో స్పష్టంగా చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ బీజేపీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడిన ఆయన, "ప్రజా పాలన విజయోత్సవాలు ఎందుకు?

(మిగతా 2వ పేజీలో)




## రెండో విడతలలో 415 మంది సర్పంచ్‌లు ఏకగ్రీవం

- ఏకగ్రీవంగా ఎన్నికైన 8,304 మంది వార్డు సభ్యులు
- అత్యధికంగా కామారెడ్డి జిల్లాలో 44 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం
- రెండు విడతల్లో కలిపి మొత్తం 810 సర్పంచ్ పదవులు ఏకగ్రీవం

హైదరాబాద్: తెలంగాణలో కొనసాగుతున్న పంచాయతీ ఎన్నికల రెండో విడతలో ఏకగ్రీవాలు భారీగా నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 415 మంది సర్పంచ్ అభ్యర్థులు,

(మిగతా 2వ పేజీలో)

## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్... ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష

- డిసెంబర్ 13న రేవంత్ రెడ్డి టీంతో లియోనెల్ మెస్సీ మ్యాచ్
- ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష
- మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత.. అభిమానులకు ప్రత్యేక సూచనలు
- 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా మెస్సీని నియమించే అవకాశం

హైదరాబాద్: ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు,

(మిగతా 2వ పేజీలో)





## కిషన్‌రెడ్డికి తెలంగాణపై మాట్లాడే హక్కే లేదు: పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

- కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చేసిన సేవలు 'శూన్యం' అని ఆరోపణ
- తెలంగాణ అభివృద్ధిపై వ్యాఖ్యానించే నైతిక హక్కు ఆయనకు లేదని విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నమ్మకాన్ని అందించిందని వ్యాఖ్య
- బీజేపీ మహాధర్నా కుట్రపూరిత చర్య అని ఆరోపణ
- గ్లోబల్ సమ్మిట్‌ను ప్రభుత్వం గర్వంగా నిర్వహించనున్నట్లు స్పష్టం


# గోవా నైట్‌క్లబ్‌లో భయానక అగ్నిప్రమాదం



## 25 మంది దుర్మరణం

నలుగురు పర్యాటకులు, 14 మంది క్లబ్ సిబ్బంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా 7 మృతదేహాలను గుర్తించాల్సి ఉందని వెల్లడించారు. అగ్నిప్రమాదానికి ప్రధాన కారణం క్లబ్‌లో పేలుడు సంభవించడమేనని సీఎం ప్రమోద్ సావంత్ తెలిపారు. బాణసంచా వెలిగించటంతో స్పార్క్స్ పైకప్పు పదార్థాలకు అంటుకుని మంటలు వ్యాపించినట్లు ప్రారంభ దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. భద్రతా నిబంధనలను పూర్తిగా అతిక్రమించి క్లబ్‌ను నిర్వహించారని పోలీసులు స్పష్టం చేశారు. క్లబ్ భవనం నిర్మాణపరంగా ప్రమాదకరమని గ్రామపంచాయతీ ఇప్పటికే నోటీసులు ఇచ్చినా నిర్వాహకులు పట్టించుకోలేదని సమాచారం. మంటలు వ్యాపించగానే చాలా మంది బయటకు పరుగులు పెట్టే ప్రయత్నం చేశారు. అయితే, బయటకు వెళ్లే దారులు బాగా ఇరుకుగా ఉండటంతో కొందరు బేస్‌మెంట్‌లోని వంటగదిలోకి వెళ్లి చిక్కుకుపోయారు. అక్కడే ఊపిరాడక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై క్లబ్ యజమానులు, మేనేజర్, ఈవెంట్ ఆర్గనైజర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా క్లబ్‌కు అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలపై గ్రామ సర్పంచ్‌ను అరెస్టు చేశారు. అదేవిధంగా ముగ్గురు అధికారులను సస్పెండ్ చేశారు. మృతుల కుటుంబాలకు గోవా ప్రభుత్వం రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అగ్నిమాపక వాహనాలు ప్రమాద స్థలానికి చేరుకున్నప్పటికీ దారి చాలా ఇరుకుగా ఉండటంతో 400 మీటర్ల దూరంలోనే ఆగాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. క్లబ్ మొత్తమే మంటల్లో దగ్ధమైంది.

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం




44 దేశాల నుంచి 154 మంది విదేశీ ప్రతినిధులు వస్తున్నారు. అమెరికా నుంచి మాత్రమే 46 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొనడం విశేషం. ఫార్చ్యూన్%-%500 కంపెనీల ప్రతినిధులు, కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల్లోని పలువురు మంత్రులు, ముఖ్యమంత్రులు కూడా హాజరవుతారని సమాచారం. రెండు రోజుల్లో మొత్తం 27 కీలక అంశాలపై చర్చాగోష్టులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. రెండో రోజు 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047'ను అధికారికంగా ఆవిష్కరిస్తారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలు, పెట్టుబడుల అవకాశాలు, భవిష్యత్తు ఫ్యూచర్ సిటీ అభివృద్ధి దిశలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరిస్తారు. భారత్ ఫ్యూచర్ సిటీలో 80 ఎకరాల విస్తీర్ణాన్ని 8 జోన్లు, 33 క్లస్టర్లుగా విభజించి సదస్సు ప్రాంగణాన్ని రూపొందించారు. 14 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రెండు ప్రధాన సమావేశ మందిరాలు, ఆరు ప్రత్యేక హాల్స్‌ను సిద్ధం చేశారు. ప్రధాన సభలో 2,500 మంది, సెషన్ హాల్స్‌లో 200 మంది పాల్గొనే అవకాశం ఉంది. ఏర్పాటు పనులను మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రత్యక్షంగా పరిశీలించి సూచనలు చేశారు. ఏర్పాట్లన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తెలుసుకునేందుకు నిర్వహించిన 'డ్రై రన్' విజయవంతంగా పూర్తయింది. విద్యుత్, నీరు, ఇంటర్నెట్, కమ్యూనికేషన్, 3%ణ-రాజణ% ప్రొజెక్షన్, లైటింగ్, సౌండ్ వంటి అన్ని సదుపాయాలను విభాగాలు పరీక్షించాయి. మూడు హెలీప్యాడ్లు, రాకపోకల దారులు, సైన్ బోర్డులను సక్రమంగా ఏర్పాటు చేశారు. సదస్సు భద్రతను అత్యంత కట్టుదిట్టంగా చేపట్టారు. మొత్తం ప్రాంగణమంతా 1,000 సీసీ కెమెరాలతో పర్యవేక్షణ జరుగుతుంది. ప్రధాన వేదిక చుట్టూ వెయ్యి మంది పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. షంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు ట్రాఫిక్ నియంత్రణ కోసం 1,500 మంది పోలీసులు మోహరించారు. ప్రతినిధులకు అందించబోయే 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముద్రించారు. 50 మీటర్ల స్వాగత ద్వారం, 3%ణ% టన్నెల్, 85 మీటర్ల ఎల్ఈడీ తెర అతిథులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరా లోపం లేకుండా బహుళ కేవీఏ పవర్ బ్యాకప్‌లు సిద్ధంగా ఉంచారు. సదస్సు ప్రాంగణంలో తెలంగాణ ఆర్థిక ప్రగతి, సంస్కృతి, సంప్రదాయాలను ఎల్ఈడీ తెరలపై ప్రదర్శిస్తున్నారు. ప్రతినిధుల కోసం ప్రత్యేక ఫోటో సెషన్ జోన్‌ను ఏర్పాటు చేశారు. అతిథులకు 10 %+ఎజూం% వేగంతో ఉచిత వైఫై సదుపాయం అందుబాటులో ఉంటుంది. అత్యవసర వైద్య సేవలకు 10 పడకల ఆసుపత్రి, 108 అంబులెన్సులు సిద్ధంగా ఉన్నాయి. అగ్ని ప్రమాదాల నివారణకు అన్ని వైపులా ఫైర్ ఇంజిన్లను మోహరించారు. ఫ్యూచర్ సిటీ, శంషాబాద్%-%ఔటర్ రింగ్ ప్రాంతాల్లో రానున్న సంవత్సరాల్లో అభివృద్ధి చెందబోయే ప్రాజెక్టులు, భవిష్యత్ జీవన ప్రమాణాల గురించి వివరిస్తూ ప్రాంగణాన్ని డిజిటల్ స్క్రీన్లతో నింపారు. అతిథులు తెలంగాణ సందర్శనను చిరస్మరణీయంగా గుర్తుంచుకునేలా ప్రత్యేక సావనీర్లను సిద్ధం చేశారు. వీటిలో పోచంపల్లి ఇక్కత్ శాలువాలు, చేర్యాల కళాకృతులు, హైదరాబాదీ అత్తరు, ముత్యాల నగలు ఉన్నాయి. అలాగే తెలంగాణ సంప్రదాయ వంటకాలు ౧ ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, నువ్వులుండలు వంటి ప్రత్యేక స్వీట్ల బహుమతి బాక్స్‌ను ఇస్తున్నారు. సమ్మిట్‌లో సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి సంగీత కచేరి, కొమ్ము కోయ, గుస్సాడీ, ఒగ్గు డొల్లు, పేరిణి నాట్యం, బోనాల వంటి తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. దౌత్య బృందాల కోసం బుద్ధవనం పర్యటనను పర్యాటక శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. రెండు రోజుల పాటు హైదరాబాదీ బిర్యానీతో పాటు తెలంగాణ వంటకాల విందు కూడా ప్రతినిధులకు ఏర్పాటు చేశారు.

# చీఫ్ జస్టిస్ కొడుక్కి.. కూలీ కొడుక్కి ఒకే న్యాయమా?: మాజీ సీజేఐ గవాయ్

**ఎస్సీ, ఎస్టీలకు క్రీమీలేయర్ వర్తింపజేయాలన్న మాజీ సీజేఐ గవాయ్**

**తన తీర్పుపై సొంత వర్గం నుంచే విమర్శలు ఎదుర్కొన్నానని వెల్లడి**

**సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జి పదవులకు రిజర్వేషన్లు ఉండవని స్పష్టీకరణ**

**రిజర్వేషన్ ఫలాలు నిజమైన అర్హులకే చేరాలన్నదే తన ఉద్దేశమని వ్యాఖ్య**

**అదే అంబేడ్కర్ అసలైన ఆశయమని అభిప్రాయం**




షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) కూడా క్రీమీలేయర్ విధానాన్ని వర్తింపజేయాలని తాను ఇచ్చిన తీర్పుపై సొంత వర్గం నుంచే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నానని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు. రిజర్వేషన్ల ఫలాలు నిజంగా వెనుకబడిన వర్గాలకే చేరాలన్నదే తన ఉద్దేశమని, ఈ విషయంలో తన వైఖరిని ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. "భారత ప్రధాన న్యాయమూర్తి కుమారుడికి, గ్రామ పంచాయతీ పాఠశాలలో చదివిన ఒక కూలీ కుమారుడికి ఒకే రకమైన కొలమానం వర్తింపజేయడం రాజ్యాంగం చెప్పిన సమానత్వం ఎలా అవుతుంది?" అని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ ప్రయోజనాలు పొంది సుప్రీంకోర్టు జడ్జి అయ్యాక, ఇప్పుడు ఇతరులకు ఆ ఫలాలు అందకుండా చేస్తున్నానని తనపై ఆరోపణలు చేశారని గవాయ్ గుర్తు చేసుకున్నారు. అయితే, ఈ విమర్శలు రాజ్యాంగ నిబంధనలపై అవగాహన లేమితో చేస్తున్నారని ఆయన అన్నారు. "సుప్రీంకోర్టు, హైకోర్టు వంటి రాజ్యాంగ పదవులకు రిజర్వేషన్లు ఉండవన్న ప్రాథమిక విషయం కూడా విమర్శించే వారికి తెలియదు. ఈ పదవులకు ఇతరులతో పోటీపడి మాత్రమే ఎంపిక కావాలి" అని ఆయన స్పష్టం చేశారు. 2024 ఆగస్టులో జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం.. ఎస్సీ, ఎస్టీలలో క్రీమీలేయర్‌ను గుర్తించి వారిని రిజర్వేషన్ల పరిధి నుంచి మినహాయించాలని చారిత్రక తీర్పు ఇచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగానే ఈ తీర్పు ఉందని, వెనుకబడిన వారికి చేయూతనిచ్చి ముందుకు నడిపించాలన్నదే ఆయన ఉద్దేశం కానీ, ఆ చేయూతను ఎప్పటికీ వదలకూడదని కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో, మధ్యవర్తిత్వం కేవలం ఉన్నత వర్గాలకే పరిమితం కాకుండా, సామాన్యులకు స్థానిక భాషల్లో అందుబాటులోకి రావాలని పిలుపునిచ్చారు.

# 800 అడుగుల లోయలో పడిన కారు.. ఆరుగురి దుర్మరణం

**మహారాష్ట్రలోని నాసిక్‌లో ఘోర రోడ్డు ప్రమాదం**

**ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి**

**దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి**



మహారాష్ట్రలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. నాసిక్ జిల్లాలోని ప్రసిద్ధ సప్తశృంగి మాత ఆలయానికి వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి 800 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ఈ విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పటేల్ కుటుంబ సభ్యులు ఆలయ దర్శనానికి కారులో బయల్దేరారు. భవారీ జలపాతం సమీపంలోని ఘాట్ రోడ్డులో ఓ వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ మార్గంలో రహదారి చాలా ఇరుకుగా, ప్రమాదకరమైన మలుపులతో ఉంటుంది. అదుపుతప్పిన కారు రోడ్డు అంచు నుంచి లోయలోకి దూసుకెళ్లడంతో అందులో ఉన్నవారంతా అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను కీర్తి పటేల్ (50), రసిలా పటేల్ (50), విఠల్ పటేల్ (65), లతా పటేల్ (60), పచన్ పటేల్ (60), మణిబెన్ పటేల్ (60)గా పోలీసులు గుర్తించారు. వీరంతా దగ్గరి బంధువులు. ఈ దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, లోయ చాలా లోతుగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. మరోవైపు, రహదారి నిర్వహణ లోపం, భద్రతా చర్యలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## డిసెంబర్ 9ను 'విజయ్ దివస్' ఘనంగా జరపాలి: కేటీఆర్

వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల బిజీ నేపథ్యంలో గ్రామాల వరకూ కాకుండా, కేవలం నియోజకవర్గ కేంద్రాల్లోనే కార్యక్రమాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేసి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయాలని, పార్టీ కార్యాలయాలు లేదా ప్రధాన కూడళ్లలో పింక్ బెలూన్లను ఎగరేసి విజయోత్సవ వాతావరణం సృష్టించాలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విజయవంతమైన నిమ్స్ ఆసుపత్రిలో, అలాగే గాంధీ ఆసుపత్రిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు జరుగుతాయని కేటీఆర్ చెప్పారు. నగర పార్టీ నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు.

## రెండేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని సంబరాలు

ఏ విజయాలు?" అంటూ ఆక్షేపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన వాటినే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పునరావృతం చేస్తోందని విమర్శించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులు, అవినీతి వ్యవహారాల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కంటే ముందంజలో ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీలలో ఏమి అమలయ్యాయో ప్రజలకు నివేదిక ఇవ్వాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి నుంచి హైటెక్ సిటీ వరకు భూముల అమ్మకాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను మించి పోయిందని పేర్కొన్నారు. భూముల ఆక్రమణల్లో మంత్రుల నుంచి కింది స్థాయి కాంగ్రెస్ నాయకుల వరకు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనకు కాంగ్రెస్ పాలనకు మధ్య పెద్దగా తేడా ఏమీ లేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై త్వరలో ఉద్యమాలు చేపట్టనున్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్... ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష

ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. 'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

## కిషన్‌రెడ్డికి తెలంగాణపై మాట్లాడే హక్కే లేదు: పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

కేంద్ర మంత్రిగా ఉన్న జి. కిషన్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలు పూర్తిగా 'శూన్యం' అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీవ్రంగా విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మన్నన పొందుతున్నాయని, దీనిని భరించలేక బీజేపీ నేతలు మహాధర్నా పేరుతో అపప్రథలు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజల తీర్పు బీజేపీపై ఎలా ఉందో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డిపాజిట్ కూడా దక్కలేదన్న అంశమే స్పష్టంగా చెప్పేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రజలు గర్వంగా చూసేలా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఈ కార్యక్రమానికి కూడా అడ్డంకులు సృష్టించేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు బీజేపీ నాయకులు మానుకోవాలని, ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేయొద్దని మహేశ్‌కుమార్ గౌడ్ హెచ్చరించారు.

## రెండో విడతలలో 415 మంది సర్పంచ్‌లు ఏకగ్రీవం

8,304 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అధికారికంగా ప్రకటించింది. జిల్లాల వారీగా పరిశీలిస్తే, కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 44 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో చెరో 38 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. రెండో విడతలో భాగంగా 4,332 గ్రామ పంచాయతీలకు, 38,322 వార్డులకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే, ఐదు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవికి, 107 వార్డుల్లో సభ్యుల పదవులకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి సర్పంచ్ బరి నుంచి 7,584 మంది, వార్డు సభ్యుల బరి నుంచి 10,427 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతలను కలిపి చూస్తే, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 810 మంది సర్పంచ్‌లు, 17,635 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల సంఘం ప్రకటనలో స్పష్టం చేసింది. మిగిలిన స్థానాలకు త్వరలోనే పోలింగ్ జరగనుంది.

## హైదరాబాదులో అమెరికా కాన్సులేట్ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ పేరు

తెలంగాణను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే వ్యూహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదనలు చేసింది. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి వెళ్లే రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని ఆదివారం నిర్ణయించింది. ఈ రహదారిని ఇకపై 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా పిలవనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదన గురించి కేంద్ర విదేశాంగ శాఖకు, అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలోనే లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఒక ప్రకటనలో పేర్కొంది. రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డును కలిపే గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టనున్నారు. ఇప్పటికే రవిర్యాల వద్ద ఉన్న ఇంటర్‌ఛేంజ్‌కు 'టాటా ఇంటర్‌ఛేంజ్' అని పేరు ఉన్న విషయం తెలిసిందే. అదేవిధంగా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో గూగుల్ నిర్మిస్తున్న భారీ క్యాంపస్ సమీపంలోని రహదారికి 'గూగుల్ స్ట్రీట్' అని నామకరణం చేయనున్నారు. గత నెలలో ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ముఖ్యమైన రోడ్లకు ప్రపంచస్థాయి కార్పొరేషన్ల పేర్లు పెడతామని ప్రకటించారు. దానికి అనుగుణంగానే ఈ నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో 'మైక్రోసాఫ్ట్ రోడ్', 'విప్రో జంక్షన్' వంటి పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవానికి ప్రయత్నాలు విఫలం



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 07:

భారత జ్యోతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్వగ్రామమైన గండుగులపల్లి గ్రామంలో ఫలించని సర్పంచ్ ఏకగ్రీవ ప్రయత్నం..కాంగ్రెస్ మద్దతుదారు అభ్యర్థిని ఏకగ్రీవం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులుఎంత ప్రయత్నించినా నామినేషన్ ఉపసంహరించుకోని బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సాంబశివుడుగత పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారుడు సర్పంచ్‌గా,కాంగ్రెస్ మద్దతుదారుడు ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంకానీ ఈసారి బరిలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి మెచ్చు ఈదప్ప,బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి పండు సాంబశివుడు ఉండడంతో జరగనున్న పంచాయతీ ఎన్నికలు..

# తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా నరాల సత్యనారాయణ



ఖమ్మం, డిసెంబర్ 07:

భారత జ్యోతి తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా నరాల సత్యనారాయణ నియమించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పొలిటికల్ జేఏసీ రెండు తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు . తెలంగాణ ఉద్యమకారుల కోసం రెండు వేల మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా మరియు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని 3500 మందితో ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయాలని తీర్మానించడం జరిగినది అని తెలియజేశారు . తెలంగాణ పొలిటికల్ జేఏసీ ప్రజా సమస్యలపై రాజీలేనిపోరాటం చేస్తుంది . ప్రజలే మా ధైర్యం ,ప్రజల కోసం ఏర్పడినదే పొలిటికల్ జె ఏ సి అని తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ పేర్కొన్నారు .

### వైరా నియోజకవర్గ పర్యటనలో పలు కుటుంబాలను పరామర్శించిన

# వైరా మాజీ శాసన సభ్యురాలు డా. బానోత్ చంద్రావతి

ఖమ్మం, వైరా డిసెంబర్ 07:భారత జ్యోతి వైరా మండలం సిరిపురం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన బలవంతు వెంకటి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి, వారి కుటుంబానికి వైరా మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈరోజు అనారోగ్యంతో మృతిచెందిన గొల్లపూడి మాజీ సొసైటీ సెక్రటరీ జంగా రామారావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వైరా కమ్మ కళ్యాణ మండపంలో జరిగిన చింతనిప్పు సుధాకర్ రావు దశదినకర్మలో పాల్గొని, వారితో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థులు......



మర్రిగూడ డిసెంబర్ 6 భారత జ్యోతి......

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు తమ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మర్రిగూడెంలో గల 12 వార్డులలో ఉదయం సాయంత్రం పోటా పోటీగా ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఓటర్లను ఆకర్షించేందుకు పలు హామీలు గుప్పిస్తున్నారు. ప్రతి ఓటర్ కు తమ యొక్క విన్నపాన్ని చెబుతూ మాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామంటూ ముందుకు సాగుతున్నారు. మరో నాలుగు రోజులు మాత్రమే ప్రచారం ఉందన్న ప్రచార జోరు పోటాపోటీగా కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటంపేట సత్యమ్మ-బాలయ్య స్వతంత్ర అభ్యర్థి విరమణ శిరీష-లోకేష్ మరో ఇండిపెండెంట్ అభ్యర్థి గొర్రె అలివేలు-నరసింహ తమకు కేటాయించిన గుర్తులను ఓటర్లకు చూపిస్తూ తమకు ఓటు వేయాలని అడుగుతున్నారు.



# భక్తి శ్రద్ధలతో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

చాంద్రాయణగుట్ట, భారతజ్యోతి: పాతబస్తీ లలితాబాగ్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని కన్నడ పండగ నిర్వహించారు. అయ్యప్ప స్వామి మహా పడి పూజలో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజన మండలి బృందం ఆలపించిన అయ్యప్ప స్వామి భక్తి గీతాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అయ్యప్ప నామ స్మరణతో స్థానిక ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యాకుత్ పురా నియోజకవర్గం ఇన్చార్జ్ సామ సుందర్ రెడ్డి, శ్రీ లాల్ దర్వాజ సింహ వాహిని మహంకాళి దేవాలయం మాజీ అధ్యక్షులు తిరుపతి నర్సింగ్ రావు, బీఆర్ఎస్ గౌలిపుర డివిజన్ అధ్యక్షులు సీఎం ప్రవీణ్ రాజు, సీనియర్ నాయకులు తిరుపతి శివకుమార్, తిరుపతి అబ్బు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ సైద్ధాంతిక శిక్షణ అవసరం

### -జనసేవా దళ్ శిక్షణను ప్రారంభించిన దండి సురేష్



ఖమ్మం డిసెంబర్ 07:

భారత జ్యోతి యువతలో శారీరక ధృడత్వంతో పాటు మానసిక పరివర్తన, సమాజం పట్ల అవగాహన అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం నుండి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్ స్పెక్టర్ కె. మురళి కృష్ణ తెలిపారు. సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ పొందాలని ఆయన – సూచించారు. ఖమ్మం ఖమ్మం రూరల్ ఏదులాపూరం మున్సిపల్ పరిధిలో జనసేవా దళ్ శిక్షణా శిబిరం ఆదివారం ప్రారంభమైంది. శిక్షణను సిపిఐ జిల్లా కార్యదర్శి సురేష్, కె. మురళి కృష్ణ ప్రారంభించారు. ముందుగా ఏఐవైఎఫ్ జెండాను సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్ ఆవిష్కరించారు. సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను, సంక్షేమ పథకాలను సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరుపుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఐదువేల మంది యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తుమన్నారు. శారీరకంగా ధృడత్వం కలిగి ఉన్నప్పుడే మానసిక పరిపక్వత లభిస్తుందని శారీరక ధృడత్వం కలిగి సమాజ ఉన్నతికి కృషి చేయాలని ఆయన యువతను కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామని దండి సురేష్, కె. మురళి కృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట రెడ్డి, సిపిఐ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, సిపిఐ రూరల్ మండల కన్వీనర్ దండి రంగరావు, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నానాబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటపాడు గ్రామం సమగ్ర అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా అభ్యర్థించిన కొంటెముక్కుల నాగేశ్వరావు.



ఖమ్మం రఘునాథపాలెం,డిసెంబర్ 07: భారత జ్యోతి గ్రామ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి తగిన అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.తాను తీసుకునే కార్యక్రమాల్లో గతంలో తుమ్మల నాగేశ్వరావు చేసినట్టుగా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రైతులకు అనేక రకాల శ్రేయస్సు పథకాలు గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక నిధులుఈ పథకాలు ప్రజల మధ్యకు తీసుకెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాలను వివరించేందుకు కోటపాడు గ్రామంలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు:బాతుల సుధాకర్..కొంగర నరేష్.బరిగేలాఉపేందర్.. లింగయ్య. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**భూములు అమ్మి, మద్యం టెండర్ల డబ్బుతో ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు**

**ఏ మొహం పెట్టుకుని వారోత్సవాలు జరుపుకుంటురు**

**కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి**






నలగొండ టౌన్ భారత జ్యోతి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, భూములమ్మి, మద్యం టెండర్ల ద్వారా వచ్చిన డబ్బుతో ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నారని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో మార్పు లేదు కేసీఆర్ పోయిండు, రేవంతు వచ్చిండన్నారు.కెసిఆర్ హయాంలో నియంత పాలన కొనసాగిందని విమర్శించారు. 6 గ్యారంటీలు ఏ ఒక్క వర్గానికి ఉపయోగపడ్డాయో తెలపాలని రేవంత్ రెడ్డి ఏ మొహం పెట్టుకొని వారోత్సవాలు జరుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కేసీఆర్ హయాంలో ఏ విధంగా ఉందో రేవంత్ ప్రభుత్వంలో అదేవిధంగా ఉందని తెలియజేశారు. రేవంత్ ప్రభుత్వం రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరించారు . రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పై రాజీలేని పోరాటం నిర్వహిస్తామన్నారు.బి ఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా అదే పద్ధతిలో పాలన సాగిస్తుందని కెసిఆర్ కేంద్రీకృతమైన అవినీతికి పాల్పడ్డాడని, రేవంత్, మంత్రులు వికేంద్రీకృత అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబం కేంద్రంలో అవినీతి జరిగిందని, రేవంత్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ మంత్రివర్గంలో సమన్వయం లేదని, సమన్వయ పరచడానికి మంత్రివర్గ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కెసిఆర్ ఓ పెద్ద మేధావిగా చెప్పుకుంటే, రేవంత్ అంతకు మించిన స్థాయిలో ఉన్నాడని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ఏం సాధించింది, ఇంకా మూడు సంవత్సరాలలో ఏం సాధిస్తారని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీల కుటుంబాలకు ఏం చేశారు, బీసీలకు లక్ష కోట్లు ఏమయ్యాయి, బీసీ డిక్లరేషన్ ఎక్కడ పోయిందని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని, విద్యా భరోసా కార్స్ ఎప్పుడు అమలు చేస్తారని, రైతులు పండించే10 రకాల పంటలకురూ.500 బోనస్ ఉత్త మాటగానే మిగిలిందన్నారు. రేవంత్ ప్రభుత్వం విపరీతంగా భూ దందాలు నిర్వహిస్తుందని, కెసిఆర్ కేంద్రీకృతమైన అవినీతికి పాల్పడ్డాడు అన్నారు. రేవంత్ దిగజారి అదే బాటలో నడుస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణలో పెద్ద ఎత్తున కేసీఆర్ భూములు అమ్మాడని, భూములు అమ్మని దే కాంగ్రెస్ ప్రభుత్వానికి పూట గడవడం లేదని చెప్పారు. మద్యం దందాతో ప్రభుత్వం నడుస్తుందని, విపరీతంగా బెల్ట్ షాపులు పెరిగిపోయాయని, మద్యంతో రాష్ట్రానికి 70 వేల కోట్ల ఆదాయం వచ్చిందని, ఎవరి కొంపలు ముంచుతారన్నారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, రిటైర్డ్ ఉద్యోగులు దాచుకున్న డబ్బులు ప్రభుత్వం చెల్లించడంలో విఫలం చెందిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం రు.1,50 లక్షా 50 వేలు ఇస్తుందని, అదేవిధంగా సన్నబియానికి రూ.43 కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. తెలంగాణలో ఎంత మంది మహిళలకు రూ.25 వందల చెల్లించారు ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, గోలి మధుసూదన్ రెడ్డి, వేరేల్లి చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్, పాలకూరి రవి, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానానికి సహకరిస్తున్న మానవతామూర్తులు

### ఒకే రోజు రెండు నేత్రదానాలు



నల్లగొండ టౌన్ భారత జ్యోతినేత్రదానానికి సహకరిస్తున్న వారి సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుందని ఆదివారం ఒక్క రోజే రెండు నేత్రదానాలు నిర్వహించామని ఐ డొనేషన్ సెంటర్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని మర్రిగూడ ప్రాంతానికి చెందిన సిరిప్రగడ లక్ష్మణరావు, హైటెక్ కాలనీకి చెందిన వైద్యం చంద్రకళ అనారోగ్య సమస్యలతో మరణించారు. వీరి బంధువులు ఇచ్చిన సమాచారంతో వీరి కుటుంబ సభ్యులు అనుమతి తో నేత్రదానం ద్వారా కంటిపొరలను సేకరించారు. హై డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా నలుగురు కార్నియల్ అంధులకు కంటివెలుగు ప్రసాదించడానికి సాక్ష్యాలైన ఘనతతో నిలిచారు అని, మానవతా విలువలు ఇంకా జీవించి ఉన్నాయని చాటిచెప్పిన ఈ కుటుంబానికి సమాజం తరపున హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాం అని తెలిపారు.నేత్రదానానికి, వయసు, మతం, కులం సంబంధం లేదు అని, కంటి చూపు లేని వారికి కొత్త జీవితం ఇవ్వగలిగే అవకాశం మన వద్ద ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలి అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రమేష్, కార్యదర్శి డాక్టర్ కొనకంచి విజయకుమార్, కోశాధికారి డాక్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు.మరణం తర్వాత 6 గంటలలో నేత్రదానం చేయాలని, ఒకవేళ పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 15 గంటలలోగా నేత్రదానం చేయించాలని ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీషా, సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ ఏచూరి శైలజ తెలిపారు.

# సాయి ఈశ్వర చారిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే..



చాంద్రాయణగుట్ట, భారతజ్యోతి: సాయి ఈశ్వర చారిది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని బిజెపి నాయకులు అన్నారు. ఈ మేరకు ఆదివారం గౌలిపురా చౌరస్తాలో సాయి ఈశ్వర చారి ఆత్మహత్యకు కారకులైన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని అమలు చేయకుండా 17% మాత్రమే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలను నిర్వహించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం బీసీలకు మోసం చేస్తుందని తీవ్ర మనస్తాపం చెందిన సాయి ఈశ్వర్ చారి అని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోకాళ్ల వెంకటేష్, రఘుకాంత్, మధుసూదన్, నర్సింగ్, సాయికుమార్, రాజు, శోభరాణి, రజిని, సంధ్య, రోనిత్, వెంకటేష్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా?




టీం ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వివాహం తన తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. వివాహం రద్దు అయిన తర్వాత, కాబోయే భర్త పలాష్ ముచ్చల్ తల్లి ఒక కీలక విషయాన్ని వెల్లడించింది. స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది.పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది.ఇవి కూడా చదవండిపలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది.పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే? స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.¯ ఎళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా? స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది.ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది.పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది.ఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.?పలాష్ తల్లి మాట్లాడుతూ, "పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు" అంటూ తెలిపింది.పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే?స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది.

# ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీూజాూ% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వ్ చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కె టింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది.

దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వ్ చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కె టింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరిం చారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో

# టీమిండియా బ్యాటింగ్ సంక్షోభం..టెస్ట్ జట్టుకు సంజీవనిలా మారబోతున్న నలుగురు యంగ్ ప్లేయర్స్

భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. దేశవాళీ




క్రికెట్‌పై దృష్టి సారిస్తే అనేకమంది యువ ఆటగాళ్లు నిలకడగా భారీ పరుగులు చేస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ ఆటగాళ్లు కేవలం స్పిన్నర్లను మాత్రమే కాదు, వేగవంతమైన పేస్ బౌలింగ్‌ను కూడా తమ అద్భుతమైన టెక్నిక్, సహనంతో ఎదుర్కోగలరు. ఈ యువకులకు అవకాశం ఇస్తే, టీమిండియా బ్యాటింగ్ లైనప్‌కు కొత్త బలం చేకూరుతుంది. టెస్ట్ జట్టులో మార్పు తీసుకురాగల నలుగురు ముఖ్యమైన

## స్మృతి కాబోయేవాడితో ఉన్న ఈ అమ్మాయ్ ఎవరు.! పలాష్ ఇంత పెద్ద చీటరా.? వైరల్ ఫోటోలు




భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే ఇప్పుడు కొత్త ట్విస్ట్ బయటపడింది. భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడింది. పెళ్లి వేడుకల్లో పాల్గొంటుండగా మంధాన తండ్రి గుండెపోటు లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే సాంగ్లీలోని ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో పెళ్లిని వాయిదా వేసుకున్నారు స్మృతి మంధాన. పెళ్లి కొడుకు తరపున వారు చెప్పినా ఆమె తండ్రి ఆరోగ్యమే ముఖ్యమని చెప్పడంతో.. పెళ్లి ఆగిపోయింది. అయితే అదేరోజు రాత్రి పలాశ్ ముచ్చల్ కూడా అనారోగ్యానికి గురవడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైరల్ ఇన్ఫెక్షన్, అసిడిటీ వల్ల అతడు ఇబ్బంది పడ్డాడని వైద్యులు వెల్లడించారు. చికిత్స అనంతరం పలాశ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అయితే ఈ విషయానికి సంబంధించి పలాశ్ సోదరి పలాక్ ముచ్చల్ ఇన్‌స్టా వేదికగా స్టోరీ షేర్ చేశారు. 'స్మృతి మంధాన నాన్నగారికి అనారోగ్యం కారణంగా, మంధాన, పలాశ్ వివాహం ప్రస్తుతానికి ఆగిపోయింది. ఈ సమయంలో అందరూ ఇరు కుటుంబాల ప్రైవసీని గౌరవించాలని కోరుతున్నానంటూ పోస్ట్ చేశారు.

## ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?




ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కానీ విదేశీ టోర్నీలలో మాత్రం తన సత్తా చాటాడు. ఇది అటుంచితే కెప్టెన్ గా మాత్రం విఫలమయ్యాడు. ఆడిన 4 మ్యాచ్ లలోనూ ఓటమిపాలై.. పేలవ ప్రదర్శన కనబరిచింది. మరి ఆ స్టోరీ ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా. ఓ సారి లుక్కేయండి.ఐపీఎల్ తన్ని తరిమేసింది.. కట్ చేస్తే.. 9 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌలర్ల నడ్డి విరిచాడు.. ఎవరీ ప్లేయర్.?ప్రపంచంలోనే రిచ్చెస్ట్ క్రికెట్ లీగ్ అంటేనే ఠక్కున మైండ్‌లోకి వచ్చేది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్). ఈ లీగ్‌లో ఆడాలని ప్రతీ విదేశీ ప్లేయర్ ఉవ్విళ్ళూరుతుంటారు. అయితే ఇంగ్లాండ్ ప్లేయర్స్ మాత్రం కొంచెం డిఫెరెంట్. తమ దేశానికే ప్రాతినిధ్యం ఇస్తామని.. అదే మా ఫస్ట్ ప్రయారిటీ అంటూ వేలంలో అమ్ముడుపోయినా లీగ్ నుంచి అడ్డంగా వైదోలుగుతుంటారు. ఆ కోవకు చెందిన ప్లేయర్ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ జాసన్ రాయ్. ప్రస్తుతం ఐపీఎల్‌లో జాసన్ రాయ్‌పై రెండేళ్ల బ్యాన్ ఉంది. అయితే మనోడు విదేశీ లీగ్స్‌లో మాత్రం తన సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం అబుదాబీ వేదికగా టీ10 లీగ్ జరుగుతోంది. ఇందులో జాసన్ రాయ్ రాయల్ చాంప్స్ తరపున బరిలోకి దిగాడు. అంతేకాదు ఆ జట్టుకు సారథ్య బాధ్యతలు కూడా చేపట్టాడు. పలు మ్యాచ్‌లలో కెప్టెన్ ఇన్నింగ్స్‌లు ఆడాడు గానీ.. తన జట్టుకు విజయాలు అందించడంలో విఫలమయ్యాడు. మొత్తంగా ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 96 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతడి స్ట్రైక్ రేటు 162.71గా ఉంది. ఈ విధ్వంసకర ఓపెనర్ బ్యాట్‌తో తన ప్రతాపం చూపించినా.. కెప్టెన్‌గా విఫలమయ్యాడు. రాయల్ చాంప్స్ ఆడిన 4 మ్యాచ్‌లలో అన్నింటా ఓడిపోయి.. పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. కాగా, జాసన్ రాయ్ గతంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే.

## మా దగ్గర కోచ్ ఉద్యోగం ఖాళీ లేదు.. గౌతమ్ గంభీర్ కోచింగ్ పై ఐస్‌లాండ్ క్రికెట్ దారుణమైన సెటైర్



భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. భారత జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ టెస్ట్ క్రికెట్ ప్రదర్శన బాగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శల పరంపరలో ఐస్‌లాండ్ క్రికెట్ కూడా పాలుపంచుకుంది. తమ %శ% ఖాతాలో.. అభిమానుల సందేహాలు నివృత్తి చేస్తున్నాం. మా దేశానికి కోచ్‌గా ఉండటానికి గంభీర్‌ను పిలవడం లేదు. మా కోచ్ చాలా మంచివారు. మా జట్టు 2025లో 75% మ్యాచ్‌లు గెలిచింది అని వ్యంగ్యంగా పోస్ట్ చేసింది. గంభీర్ టెస్ట్ సమస్యలు ఇప్పుడు దేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా జోక్‌గా మారాయని ఈ పోస్ట్ స్పష్టం చేసింది.2024 మధ్యలో భారత జట్టు కోచ్‌గా గంభీర్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి అతని టెస్ట్ రికార్డు ప్రశ్నార్థకంగా మారింది. అతని కోచింగ్‌లో భారత్ 12 ఏళ్లలో మొదటిసారిగా స్వదేశంలో న్యూజిలాండ్‌పై 0-3 వైట్‌వాష్‌తో ఓడిపోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని 1-3 తేడాతో కోల్పోయింది. గణాంకాలు చూస్తే గంభీర్ ఆధ్వర్యంలో ఆడిన 18 టెస్ట్ మ్యాచ్‌లలో భారత్ కేవలం 7 విజయాలు, 9 ఓటములు నమోదు చేసింది. ప్రస్తుతం సౌతాఫ్రికా సిరీస్‌లో కూడా దాదాపు ఓటమి అంచున ఉంది. ఈ వరుస ఓటములకు కారణం సరైన ఆటగాళ్ల ఎంపిక లేకపోవడం, గందరగోళమైన వ్యూహాలు, బ్యాట్స్‌మెన్ల దూకుడు ఆట అని విమర్శకులు ఆరోపిస్తున్నారు. స్వదేశంలో, విదేశాల్లో జట్టు పదేపదే తక్కువ స్కోర్‌లకే ఆలౌట్ అవ్వడం, అలాగే స్థిరమైన ఫలితాలు రాకపోవడం గంభీర్ కోచింగ్ సామర్థ్యంపై సందేహాలను పెంచుతున్నాయి. టెస్ట్ క్రికెట్‌లో గంభీర్ రికార్డు అంత బాగోలేకపోయినా, వన్డే, టీ20 ఫార్మాట్‌లో మాత్రం అతని కోచింగ్ అద్భుతంగా పనిచేసింది.

# జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని




స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం


చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.


వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై.. ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.







## ఎడిటోరియల్

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన జరిగింది. నాల్కో సంస్థ సీఎస్ఆర్ కింద్ ఇచ్చిన రూ. 1.58 కోట్ల నిధులతో చేపట్టిన షెడ్లకు శంఖుస్థాపన చేశారు. ఇక కోల్‌కతాకు చెందిన ఓ భక్తుడు ఇచ్చిన రూ. 45 లక్షల విరాళంతో తొలిపావంచా వద్ద నిర్మించనున్న షెడ్డుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. అంతేకాకుండా రూ. 3 కోట్లతో నిర్మించిన టీఎంఎస్ షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచల ఆలయ ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు.రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల్లో ఒకటిగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం వెలుగొందుతోంది. విశాఖపట్నం జిల్లాలో కొలువై ఉన్న సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకోవడానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఆయితే ప్రస్తుతం ఈ ప్రసిద్ధ ఆలయం రూపురేఖలు మారుతున్నాయి. భక్తులు ఇచ్చిన విరాళాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి.. రూ.3 కోట్లు వెచ్చించి సింహగిరిపై టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు నిర్మించారు.కాగా, ఈ టీఎంఎస్ షెడ్డు ప్రారంభోత్సవం

# మారనున్న సింహాచలం రూపురేఖలు

సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి గణబాబు పాల్గొన్నారు. టీఎంఎస్ షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. కేవలం వంద రోజుల వ్యవధిలో.. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారని చెప్పారు. దాతలకు, గుత్తేదారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.ఈ షెడ్డు ప్రారంభంతో పాటు పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమాల్లో గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచలం దేవస్థానంలో వైసీపీ పాలనలోని అవశేషాలను తొలగిస్తామన్నారు. గత ప్రభుత్వంలోని కొందరు సింహాచల క్షేత్రాన్ని వివాదాలకు చిరునామాగా మార్చారని.. తాము ఈ దేవస్థానాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు. అంతేకాకుండా గత కొన్నాళ్లుగా స్వామివారి ఆభరణాల లెక్కల్లో తేడాలు వస్తున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఉద్యోగుల వ్యవహారాలు, తదితర ఆరోపణలు ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ప్రసాద్ పథకం పనులు త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని వెల్లడించారు.సింహాచల కొండపై విరాళాలతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. అందులో లోవతోటలో రూ. 98 లక్షలతో, ఆలయ ప్రాకారం చుట్టూ రూ. 60 లక్షలతో.. నాల్కో సంస్థ కార్పొరెట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో చేపట్టిన షెడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. దాంతో పాటు కోల్‌కతాకు చెందిన దాత ఇచ్చిన విరాళంతో కొండ దిగువన తొలిపావంచా దగ్గర రూ. 45 లక్షలతో నిర్మించనున్నారు

# ఊడ్చే యంత్రాలతో ఖజనా ఊడ్చేశారు...

సాధారణంగా పారిశుధ్యానికి నగరపాలక సంస్థలు భారీగా ఖర్చు పెడుతుంటాయి. ఒకప్పుడు పారిశుద్ధ్య నిర్వహణ మొత్తం మనుషులు చేసేవారు. అయితే నగరాలు విస్తరించడం వల్ల.. శివారు ప్రాంతాలు పెరిగిపోవడం వల్ల పారిశుద్ధ్య నిర్వహణ మనుషుల వల్ల కావడం లేదు. అందుకే నగరపాలక సంస్థలు చెత్త ఊడ్చడానికి ఖరీదైన యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. వీటిని కొనుగోలు చేయాలంటే భారీగా డబ్బులు కావాలి. అందువల్లే అవి అద్దె ప్రాతిపదికన తీసుకొస్తుంటాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పటికి చెల్లించే అదే భారీగా ఉంటున్నది. వాస్తవానికి ఆ స్థాయిలో చెల్లించే అద్దె ద్వారా కొత్త యంత్రాలు కొనుగోలు చేయవచ్చు. కానీ నగరపాలక సంస్థల్లో వ్యవహారం వేరే విధంగా ఉంటుంది కాబట్టి వందల కోట్లలో అద్దె చెల్లించడానికి సిద్ధంగా ఉంటారు.మనదేశంలో ప్రఖ్యాత నగరపాలక సంస్థల్లో బెంగళూరు ఒకటి. బెంగళూరు నగరం మనదేశ ఐటీ రాజధానిగా పేరుపొందింది. ఇక్కడ అనేక బహుళజాతి సంస్థలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. గతంతో పోల్చి చూస్తే బెంగళూరు నగరం కూడా విపరీతంగా పెరిగింది. పెరిగిన నగరానికి తగ్గట్టుగానే సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత నగరపాలక సంస్థ మీద పడింది. వాస్తవానికి బెంగళూరులో రోడ్లు చాలా చిన్నవిగా ఉంటాయి. ఇక సాయంత్రం పూట ట్రాఫిక్ చెప్పాల్సిన పనిలేదు. వర్షం కురిస్తే మాత్రం నరకం కనిపిస్తుంది. బెంగళూరులో ప్రతిరోజు చెత్త భారీగా పోగుపడుతుంది. ఇలా పోగు పడిన చెత్తను శుభ్రం చేయాలంటే కార్మికులకు తలకు మించిన భారమవుతోంది. ఏటికేడు ఈ సమస్య పెరిగిపోతున్న నేపథ్యంలో నగరపాలక సంస్థ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయం 613 కోట్ల విలువైనది. ఇంతటి డబ్బు పెట్టి కొత్త యంత్రాలు కొనుగోలు చేస్తున్నారనుకుంటే పొరపాటే.బెంగళూరు నగరపాలక పరిధిలో చెత్తను శుభ్రం చేయడానికి.. రోడ్లను ఊడ్చడానికి ఏకంగా 46 స్వీపింగ్ యంత్రాలను బెంగళూరు నగరపాలక సంస్థ అధికారులు అద్దెకు తీసుకున్నారు. ఏడు సంవత్సరాలపాటు ఈ యంత్రాలను వాడుకునే విధంగా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వాస్తవానికి కర్ణాటక రాజధాని అయిన బెంగళూరు నగరంలో పారిశుద్ధ్యాన్ని పరిరక్షించడానికి తీసుకున్న నిర్ణయం అభినందనీయమైనప్పటికీ.. ఇంతటి ఖర్చుపెట్టి.. అది కూడా యంత్రాలను అద్దెకు తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పరిపాలనలో ఇలాంటివి సహజమేనని వ్యాఖ్యానిస్తున్నారు.



# పత్తి రైతులపై నిబంధనల కత్తి !

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి.అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్మగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర

ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్పున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల ప్రక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించ కుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు.

## గ్రేటర్ తిరుపతి విస్తరణ దిశగా అడుగులు

ఏపీలోని కూటమి ప్రభుత్వం.. తిరుపతి అభివృద్ధి కోసం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ తిరుపతగా విస్తరించేందుకు రెడీ అయ్యింది. ఈక్రమంలో చంద్రగిరి, రేణిగుంటతో పాటు మరో రెండు మండలాల్లోని 10 గ్రామ పంచాయతీలను తిరుపతిలో విలీనం కాబోతున్నాయి. నవంబర్ 18న జరిగే అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందనున్నాయి. దీంతో తిరుపతి గ్రామీణ మండలం పూర్తిగా గ్రేటర్ పరిధిలోకి రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతిని అభివృద్ధి చేయడం కోసం గ్రేటర్ తిరుపతిగా మారుస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో తిరుపతి విస్తీర్ణం మాత్రమే కాక... ఆదాయం, జనాభా కూడా పెరుగుతుంది. అలానే చంద్రగిరి, రేణిగుంట వంటి పెద్దం పంచాయతీలు కూడా తిరుపతిలో కలసిపోయాయి. ఈక్రమంలో మరికొన్ని గ్రామ పంచాయతీలను గ్రేటర్ తిరుపతిలో కలిపిందేకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. మరో రెండు రోజుల్లో ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందనున్నాయిగ్రేటర్ తిరుపతి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు.. గత నెల అనగా అక్టోబర్ 24న తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం తర్వాత తిరుపతి నగర విస్తీర్ణం 30.17 చదరపు కిలోమీటర్ల నుంచి 283.80 చ.కి.మీకి పెరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.. తిరుపతి మహా నగరపాలికలో.. నాలుగు మండలాలైన చంద్రగిరి, ఏర్పేడు, తిరుపతి గ్రామీణ, రేణిగుంట మండలాల్లోని 63 గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని జిల్లా అధికారులు ప్రతిపాదనలు చేశారు. అయితే వీటిల్లో 53 గ్రామ పంచాయతీలు మాత్రమే విలీనం కోసం నిర్ధారించారు. మరో 10 గ్రామ పంచాయతీలు మిగిలిపోయాయి. తాజాగా నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో వాటిని కూడా విలీనం చేస్తూ నిర్ణయం తీసుకోనున్నారు.ముందుగా ప్రతిపాదించిన 63 గ్రామ పంచాయతీల విలీనంలో మిగిలిని పది గ్రామ పంచాయతీలను కూడా గ్రేటర్ తిరుపతి పరిధిలో విలీనం చేయనున్నారు. మరో రెండు రోజుల్లో అనగా నవంబర్ 18న నగరపాలక సంస్థ అధికారులు నిర్వహించబోయే.. అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనలను ఆమోదించనున్నారు.

## ద్రావిడ్, లక్ష్మణ్ వంటి ఆటగాళ్లు లేరు: కపిల్ దేవ్



టెస్టుల్లో బ్యాటింగ్ అంటే క్రీజులో పాతుకుపోవడమని, రాహుల్ ద్రావిడ్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి బ్యాటర్లు ఇప్పుడు కరువయ్యారని మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ అన్నాడు. ప్రస్తుతం టీ20లు, వన్డే మ్యాచ్‌లు ఎక్కువగా ఆడుతుండటంతో బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌లపై బౌలర్లు సంధించే బంతులను ఎదుర్కొనే అవకాశాలు బ్యాటర్లకు తక్కువగా వస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డాడు.స్పిన్, పేస్‌కు అనుకూలించే పిచ్‌లపై బ్యాటర్లు ఓపికతో ఆడాలని, ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండాలని కపిల్ దేవ్ సూచించాడు. స్పిన్, పేస్‌ను సమర్థంగా ఎదుర్కోవాలంటే ఎంతో నైపుణ్యం అవసరమని ఆయన అన్నాడు. టర్న్, బౌన్స్ ఎక్కువగా ఉండే పిచ్‌లపై బ్యాటింగ్ చేయడం కష్టమని, ఫుట్ వర్క్ అనేది కీలక పాత్ర పోషిస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నాడు.రిషబ్ పంత్ విషయానికి వస్తే అతను సహజసిద్ధమైన మ్యాచ్ విన్నర్ అని కపిల్ దేవ్ అన్నాడు. అతడిని డిఫెన్స్ ఆడమని కోరలేమని, పంత్ సిక్సులు, ఫోర్లతో విరుచుకుపడి ప్రత్యర్థి జట్టును కలవరపాటుకు గురిచేయగల సమర్థుడని ఆయన ప్రశంసించాడు. అలాంటి నైపుణ్యం ఉన్న అతడికి నెమ్మదిగా ఆడి 100 బంతుల్లో ఇరవై పరుగులు చేయమని చెప్పలేమని కపిల్ దేవ్ స్పష్టం చేశాడు.ఎన్నారైల్యా తయారయ్యారుస్వదేశంలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ 0-2 తేడాతో ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో, టీమిండియా బ్యాటర్లపై మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ తీవ్ర విమర్శలు చేశారు. భారత బ్యాటర్లకు స్వదేశీ పిచ్‌లపై ఆడేందుకు సరైన శిక్షణ కొరవడిందని, వారు 'ఎన్నారై'ల (నాన్-రెసిడెంట్ ఇండియన్స్) మాదిరిగా తయారయ్యారని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.ఒక భారత బ్యాటర్ దేశవాళీ క్రికెట్‌లో రాణించి జాతీయ జట్టులోకి వచ్చాక, అతను ఒక ఎన్నారైలా మారిపోతున్నాడు. ఎందుకంటే స్వదేశంలో కంటే విదేశాల్లోనే ఎక్కువగా క్రికెట్ ఆడుతున్నాడు" అని మంజ్రేకర్ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో పేర్కొన్నారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ వంటి ఆటగాళ్లు గత రెండేళ్లలో విదేశాల్లో 9 నుంచి 12 టెస్టులు ఆడితే, భారత్‌లో ఆడినవి చాలా తక్కువ అని ఆయన గుర్తుచేశారు. ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు ఆడకుండా నేరుగా స్వదేశంలో టెస్టులు ఆడుతుండటంతో, టర్నింగ్ పిచ్‌లపై ఎలాంటి అనుభవం లేకుండా బరిలోకి దిగుతున్నారని విశ్లేషించారు.టర్నింగ్ ట్రాక్‌లపై పవర్ గేమ్‌తో నెగ్గుకురాలేమని, దానికి బదులుగా సున్నితమైన నైపుణ్యాలు అవసరమని మంజ్రేకర్ సూచించారు. ఫాస్ట్, బౌన్సీ పిచ్‌లపై 'నిలబడి బాదడం' కొంతమేర ఫలితాన్ని ఇవ్వొచ్చు కానీ, స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లపై ఆ వ్యూహం పని చేయదని స్పష్టం చేశారు. అయితే, ఈ వైఫల్యాలకు పూర్తిగా బ్యాటర్లను నిందించలేమని అన్నారు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలు భారత జట్టు పర్యటన ద్వారా భారీ ఆదాయాన్ని పొందుతున్నాయని, అందుకే విదేశీ టూర్లు ఎక్కువగా ఉంటున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. సౌతాఫ్రికాతో సిరీస్‌లో భారత జట్టు నాలుగు ఇన్నింగ్స్‌లలో ఒక్కసారి కూడా 250 పరుగుల మార్కును దాటలేకపోయింది. స్వదేశంలో ఆడిన గత ఏడు టెస్టుల్లో భారత్ ఐదింటిలో ఓటమి పాలవడం గమనార్హం. ప్రస్తుతం భారత జట్టుకు సుమారు 8 నెలల పాటు టెస్టు క్రికెట్ షెడ్యూల్ లేదు. తదుపరి సిరీస్‌ను 2026 ఆగస్టులో శ్రీలంకతో ఆడనుంది.

# ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే

# శరీరంలో అద్భుత మార్పులు

నెయ్యి, వేడి నీరు, పసుపు, నల్ల మిరియాలు కలిపిన ఈ డ్రింక్ ఖాళీ కడుపుతో తీసుకుంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచ డంతో పాటు మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పసుపులోని కర్కుమిన్, మిరియాల పైపెరిన్ రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులను నివారిస్తుంది. ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే.. సాధారణంగా నెయ్యి, వేడి నీటిని కలిపి ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అంటారు. అయితే ఈ మిశ్రమానికి చిటికెడు పసుపు, నల్ల మిరియాల పొడిని కలిపి తీసుకుంటే శరీరంలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అద్భుతమైన పానీయం రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థకు ఎలా మద్దతు ఇస్తుందో డైటీషియన్ డాక్టర్ అర్చన బాత్రా వివరిస్తున్నారు. మలబద్ధకం నుండి రోగనిరోధక శక్తి వరకుజీర్ణవ్యవస్థకు ..నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్–చైన్ ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిసిన ప్పుడు, ఇది జీర్ణవ్యవస్థకు కందెనలా పనిచేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో, ప్రేగుల ద్వారా ఆహార కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరం డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కొవ్వులో కరిగే విషాన్ని శరీరం నుండి బయటకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది.ఇమ్యూనిటీపసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కర్కుమిన్ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడదు. అందుకే నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం, కర్కుమిన్ శోషణను అసాధారణంగా పెంచడంలో సహాయపడుతుంది. నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకుంటే ఇది శరీరంలో మంటతో పాటు కీళ్ల నొప్పులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా జలుబు లేదా గొంతు నొప్పితో బాధపడేవారు ఈ పానీయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.ఎవరు తాగొద్దు ఈ డ్రింక్ సాధారణంగా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొందరికి ఇది మంచిది కాకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు, అధిక ఆమ్లత్వం, అధిక జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ పానీయాన్ని తీసుకునే ముందు తప్పనిసరిగా నిపుణుల సలహా తీసుకోవాలి. జీవక్రియలు నెమ్మదిగా ఉన్నవారు, నెయ్యిని ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొత్త



అలవాటును ప్రారంభించే ముందు ఎల్లప్పుడూ వైద్య నిపుణులు లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది. ఉదయాన్నే వేడినీటిలో దీన్ని కలిపి తాగితే శరీరంలో అద్భుత మార్పులు.. లైట్ తీసుకుంటే.. నెయ్యి, వేడి నీరు, పసుపు, నల్ల మిరియాలు కలిపిన ఈ డ్రింక్ ఖాళీ కడుపుతో తీసుకుంటే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరచడం తో పాటు మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పసుపులోని కర్కుమిన్, మిరియాల పైపెరిన్ రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులను నివారిస్తుంది. సాధారణంగా నెయ్యి, వేడి నీటిని కలిపి ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అంటారు. అయితే ఈ మిశ్రమానికి చిటికెడు పసుపు, నల్ల మిరియాల పొడిని కలిపి తీసుకుంటే శరీరంలో ఊహించని మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అద్భుతమైన పానీయం రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్య వస్థకు ఎలా మద్దతు ఇస్తుందో డైటీషియన్ డాక్టర్ అర్చన బాత్రా వివరిస్తున్నారు. మలబద్ధకం నుండి రోగనిరోధక శక్తి వరకుజీర్ణవ్యవస్థకు.

.నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, షార్ట్–చైన్ ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. గోరువెచ్చని నీటితో నెయ్యి కలిసినప్పుడు, ఇది జీర్ణవ్యవస్థకు కందెనలా పనిచేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించడంలో, ప్రేగుల ద్వారా ఆహార కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరం డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. కొవ్వులో కరిగే విషాన్ని శరీరం నుండి బయటకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది. ఇమ్యూనిటీ పసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. కర్కుమిన్ శరీరం ద్వారా సులభంగా గ్రహించబడదు. అందుకే నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ అనే క్రియాశీల సమ్మేళనం, కర్కుమిన్ శోషణను అసాధారణంగా పెంచడంలో సహాయ పడుతుంది.

నెయ్యి వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో కలిపి తీసుకుంటే ఇది శరీరంలో మంటతో పాటు కీళ్ల నొప్పులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచుగా జలుబు లేదా గొంతు నొప్పితో బాధపడేవారు ఈ పానీయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది.ఎవరు తాగొద్దుఈ డ్రింక్ సాధారణంగా ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ కొందరికి ఇది మంచిది కాకపోవచ్చు. పిత్తాశయ సమస్యలు,

అధిక ఆమ్లత్వం, అధిక జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ పానీయాన్ని తీసుకునే ముందు తప్పనిసరిగా నిపుణుల సలహా తీసుకోవాలి. జీవక్రియలు నెమ్మదిగా ఉన్నవారు, నెయ్యిని ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొత్త అలవాటును ప్రారంభించే ముందు ఎల్లప్పుడూ వైద్య నిపుణులు లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.




# ఏఐతో ఆటిజం అంతం!

మా బిడ్డ ఎందుకు అందరి పిల్లల్లాలేడు? ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడు? మామూలుగా ఎప్పుడు మారతాడు?.. ఇలాంటి ప్రశ్నలతో ఏళ్ల తరబడి ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు ఎందరో! ఆటిజం బారినపడి.. బంగారు భవిష్యత్తును కోల్పోతున్న చిన్నారులు ఎందరో! అందుకే, ఆటిజాన్ని అంతం చేయాలని పినాకిల్ బ్లూమ్స్ నెట్‌వర్క్ జీపీటీ-ఓఎస్ (గ్లోబల్ పీడియాట్రిక్ థెరపీ ఆపరేటింగ్ సిస్టమ్) అనే సరికొత్త ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది. ప్రపంచంలోనే మొట్టమొదటి 'చైల్డ్ డెవలప్‌మెంట్ ఆపరేటింగ్ సిస్టమ్'గా పేరొందిన ఈ ఏఐ టూల్ ఎలా ఉపయోగపడుతుందో తెలియాలంటే.. మీకు ఓ చిన్నారి కథ తెలియాలి!! హైదరాబాద్‌కు చెందిన ఆరేళ్ల ఆరవ్ (పేరు మార్చాం)కు అన్నీ అమ్మే! కానీ, 'అమ్మా!!' అని పిలవడు. అమ్మ కళ్లలోకి సూటిగా చూడలేడు. ఎన్నో అసెస్‌మెంట్లు.. థెరపీలు. అవన్నీదాటి ఆ అమ్మ అన్వేషణ పినాకిల్ గూటికి చేర్చింది. ఇక్కడ ఒక్క అసెస్మెంట్ తర్వాత ఆమెలో ఉన్న అయోమయం పోయింది. బిడ్డ ఎదుగుదలపై నమ్మకం పెరిగింది. రోజువారీ థెరపీలకు తోడుగా థెరప్యూటిక్ ఏఐ అండ దొరికింది. అప్పుడే ఆరవ్ జీవితంలోకి రంగులు తెచ్చే జీపీటీ-ఓఎస్ ముందుకొచ్చింది. ఆ బిడ్డ ప్రతి ఉదయం థెరపీ గదిలోకి అడుగుపెట్టగానే.. తన మానసిక స్థితిని రంగులు అర్థం చేసుకుంటాయి. ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆ గది లేత పసుపు రంగులో, ఏకాగ్రత పెరిగినప్పుడు నీలం రంగులోకి మారుతుంది. అతని మనసులో ఏమాత్రం అలజడి రేగినా.. ఆ గది ఎరుపెక్కుతుంది. అలాంటి రెడ్ అలెర్ట్‌ని ఆ బిడ్డ జీవితంలోకి రాకుండా 'పీపీటీ-ఓఎస్' కెమెరా కంటితో నిత్యం పర్యవేక్షిస్తుంటుంది. ఆరవ్ శరీర కదలికలు, గొంతు, కళ్ల కదలికలను రికార్డ్ చేస్తుంది. ఆ డేటా ఆధారంగా, కేవలం కొన్ని క్షణాల్లోనే ఆరవ్ 'రెడీనెస్ ఇండెక్స్'ను అప్‌డేట్ చేస్తుంది. ఆ ఇండెక్సే.. అతని ప్రొగ్రసివ్ గ్రోత్ రేట్. ఆ నంబర్.. ఆరవ్ తదుపరి అభివృద్ధి దశకు ఎంత దగ్గరగా ఉన్నాడో చూపిస్తుంది. ఆ తల్లికి ఈ నంబర్ కొత్త ఆశను, కొలవగలిగే భరోసాను ఇచ్చింది. యస్.. ఆరవ్ ఇక అందరి పిల్లల్లా స్కూల్ కి వెళ్తాడని.. జీవితం గురించిన కలలు కంటాడని ఆ తల్లి మురిసిపోతున్నది. ఎందుకంటే.. ప్రతి సాయంత్రం తన బిడ్డ ఎబిలిటీ స్కోర్ పెరుగుతున్నట్లు ఆరవ్ తల్లి డాష్‌బోర్డ్‌లో చూస్తున్నది.

# శీతాకాలంలో డి-విటమిన్ లెవెల్స్ పెంచే 3 ఫుడ్ సీక్రెట్స్! ఎండతో పనేలేదు


ఆరోగ్యానికి అత్యంత అవసరమైన పోషకాల్లో విటమిన్–డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఎముకల బలానికే కాకుండా, కాల్షియం, ఫాస్పరస్‌లను శరీరం గ్రహించేలా చేసి, రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది. విటమిన్–డి మన మానసిక స్థితిని, శక్తి స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా దొరుకుతున్నందున, కేవలం ఎండపైనే ఆధారపడకుండా, విటమిన్–డి స్థాయిలను పెంచుకునేందుకు ఆహార మార్గాలు తప్పనిసరి. విటమిన్–డి లోపం చాలా నెమ్మదిగా మొదలవుతుంది. అందుకే అలసట, బలహీనమైన ఎముకలు వంటి లక్షణాలు త్వరగా కనిపించవు. వృద్ధులు, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేవారు, ఎక్కువగా ఇళ్లలోనే గడిపేవారు, నలుపు రంగు చర్మం ఉన్నవారు, పూర్తిగా శాకాహారం తీసుకునేవారు ఈ లోపానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఈ లోపం రాకుండా చూసుకోవాలంటే, నిత్యం కొన్ని ఆహార మార్పులు చేసుకోవడం ఉత్తమం.కొవ్వు చేపలు, పుట్టగొడుగులే కీలకంసూర్యరశ్మి సరిగా లేనప్పుడు ఆహారమే ప్రధాన ఆధారం. సాల్మన్, ట్యూనా, మాకరెల్ వంటి కొవ్వు అధికంగా ఉన్న చేపల్లో విటమిన్–డి పుష్కలంగా లభిస్తుంది. ఈ చేపలను వారానికి కనీసం ఒకటి రెండు సార్లు తీసుకుంటే, శరీరానికి కావాల్సిన విటమిన్–డి మోతాదు సులువుగా అందుతుంది. అంతేకాదు, వీటిలో ఉండే ఒమెగా–3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు, గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శాకాహారులకు అత్యుత్తమ మార్గం పుట్టగొడుగులు (మష్రూమ్స్). కొన్ని రకాల పుట్టగొడుగులు కిరణాలకు గురైనప్పుడు విటమిన్–డి2ను ఉత్పత్తి చేస్తాయి. అలాగే, గుడ్డు పచ్చసొనలోనూ కొంతమేర విటమిన్–డి నిల్వ ఉంటుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా లోపాన్ని అధిగమించవచ్చు. ఫోర్టిఫైడ్ ఆహారాలు, పరీక్షలుసహజంగా



విటమిన్–డి నిల్వ లేని కొన్ని ఉత్పత్తులకు అదనంగా దీన్ని జోడించి అమ్ముతారు. వీటినే 'ఫోర్టిఫైడ్ ఆహారాలు' అంటారు. విటమిన్–డి కలిపిన ఆవు పాలు, మొక్కల ఆధారిత పాలు, పెరుగు, సిరియల్స్, నారింజ రసం వంటివి అందుబాటులో ఉన్నాయి. వీటిని కొనేముందు, లేబుల్‌పై విటమిన్–డి చేర్చబడినట్లు నిర్ధారించుకోవాలి.

# ఈ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి లివర్ వ్యాధుల ప్రమాదం..

కొత్త అధ్యయనం ప్రకారం..మన బ్లడ్ గ్రూప్ కాలేయ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులైన ప్రైమరీ బిలియరీ కోలాంగైటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ. %దీ% బ్లడ్ గ్రూప్ వారికి ఈ ప్రమాదం తక్కువ. సరైన జీవనశైలి మార్పులు, ముందస్తు నిర్ధారణ కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ లక్షణాలు ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి..సాధారణంగా మనం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే మన బ్లడ్ గ్రూప్ ఏంటనేది తెలుసుకోవాలనుకుంటాం. కానీ ప్రముఖ జర్నల్ ఫ్రాంటియర్స్‌లో ప్రచురించిన ఒక కొత్త అధ్యయనం ప్రకారం.. మన బ్లడ్ గ్రూప్ మన ఆరోగ్యం గురించి చాలా విషయాలను చెప్పగలదు. ముఖ్యంగా కొన్ని రక్త వర్గాలు ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఈ అధ్యయనం వెల్లడించింది బ్లడ్ గ్రూప్‌కు ఎక్కువ ప్రమాదంఈ అధ్యయనం ప్రకారం..%ూ% బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఆటో ఇమ్యూన్ వ్యాధులు వచ్చినప్పుడు, మన రోగనిరోధక వ్యవస్థ పొరపాటున మన కాలేయంపై దాడి చేసి, దాన్ని దెబ్బతీస్తుంది. పరిశోధకులు సుమారు 1,200 మందిని పరీక్షించగా.. వీరిలో 114 మందికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధి ఉంది. కాలేయ సమస్యలు ఉన్నవారిలో రక్త వర్గం ఎక్కువగా ఉండగా ఆ తర్వాత మరియు గ్రూపులు ఉన్నాయి. బ్లడ్ గ్రూప్‌కు తక్కువ రిస్క్‌దీనికి విరుద్ధంగా బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి కాలేయ వ్యాధుల ప్రమాదం చాలా తక్కువగా ఉంది. వారు ప్రైమరీ బిలియరీ కోలాంగైటిస్ అనే దీర్ఘకాలిక కాలేయ వ్యాధి బారిన పడే అవకాశం



తక్కువగా ఉందని పరిశోధకులు తెలిపారు. ఈ వ్యాధిలో పిత్త వాహికలు దెబ్బతింటాయి. పిత్తం కాలేయంలో పేరుకుపోతుంది. ఇది చివరికి సిరోసిస్, కాలేయ వైఫల్యానికి దారితీయవచ్చు.



# చలికాలంలో గుండెపోటు ప్రమాదం ఎందుకు పెరుగుతుంది? అసలు కారణాలు ఇవే!

చలికాలంలో శరీరం ఇప్పటికే వెచ్చగా ఉండటానికి జీవక్రియను పెంచడానికి ప్రయత్నిస్తుంది. మనం మార్నింగ్ వాక్ చేయవలసి వస్తే ఉదయం చలి నుండి మనల్ని మనం రక్షించుకోవాలి. మన తల, చెవులు, చేతులు, కాలి వేళ్లను కప్పుకోవాలి. మీ ఛాతీ.. గుండెపోటు వచ్చిందంటే చాలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సార్లు ఒక్కసారి వచ్చిన గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తుంటాయి. ఒకసారి వచ్చి వెళ్లిందంటే జాగ్రత్తగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గుండెపోటు రాగానే నిమిషాల్లో ఆస్పత్రికి చేరిస్తే గోల్డెన్ అవర్స్‌గా భావిస్తారు. ఇక చలికాలంలో గుండె సమస్యలు పెరుగుతాయి. గుండె సంబంధిత వ్యాధులున్నవారు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ఉదయాన్నే చలి మీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి ఎవరైనా వార్మప్ లేకుండా వ్యాయామం చేస్తే లేదా సరిగ్గా దుస్తులు ధరించకపోతే ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఎపినెఫ్రిన్, నోర్‌పైన్‌ఫ్రైన్, కార్టిసాల్ వంటి కొన్ని హార్మోన్ల స్రావం పెరగడం వల్ల చాలా వరకు గుండెపోటులు ఉదయం 4 నుండి 10 గంటల మధ్య వస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి ఆక్సిజన్ డిమాండ్, రక్తపోటు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. ఇది కాకుండా ఎండోథెలియల్‌ప్రొజెనిటర్ కణాల స్థాయి తగ్గడం కూడా గుండెపోటు అవకాశాలను పెంచుతుంది.ంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గుండెపోటు రాగానే నిమిషాల్లో ఆస్పత్రికి చేరిస్తే గోల్డెన్ అవర్స్‌గా భావిస్తారు. ఇక చలికాలంలో గుండె సమస్యలు పెరుగుతాయి. గుండె సంబంధిత వ్యాధులున్నవారు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ఉదయాన్నే చలి మీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి ఎవరైనా వార్మప్ లేకుండా వ్యాయామం చేస్తే లేదా సరిగ్గా దుస్తులు ధరించకపోతే ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఎపినెఫ్రిన్, నోర్‌పైన్‌ఫ్రైన్, కార్టిసాల్ వంటి కొన్ని హార్మోన్ల స్రావం పెరగడం వల్ల చాలా వరకు గుండెపోటులు ఉదయం 4 నుండి 10 గంటల మధ్య వస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి ఆక్సిజన్ డిమాండ్, రక్తపోటు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. ఇది కాకుండా ఎండోథెలియల్‌ప్రొజెనిటర్ కణాల స్థాయి తగ్గడం కూడా గుండెపోటు అవకాశాలను పెంచుతుంది.ంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు.



# దూప్ లేకుండా

ప్రస్తుతం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో ఎన్టీఆర్ 'డ్రాగన్'(వర్కింగ్ టైటిల్)కి సంబంధించిన నైట్ షెడ్యూల్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్ చేసే పోరాటల విషయంలో ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. బాలీవుడ్ మీడియాలో ఈ విషయంపై కథనాలు కూడా వెలువడ్డాయి. ఇక విషయంలోకెళ్తే.. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్ డూప్ లేకుండా భయంకరమైన రిస్కీ ఫైట్స్ చేస్తున్నారట. నిజానికి ఇలాంటి పోరాటాలకు చెందిన సీన్స్ తీసేటప్పుడు బాడీ డబుల్స్‌ని వాడుతుంటారు. కానీ ఎన్టీఆర్ డూప్ లేకుండా, బాడీడబుల్స్‌తో పనిలేకుండా స్వయంగా తానే ఈ ఫైట్స్ చేస్తున్నట్టు సమాచారం. బాడీ డబుల్స్ రోజులు ముగిశాయని, అభిమానుల కోసం తానెంత రిస్కీ ఫైట్స్ అయినా చేస్తానని ఎన్టీఆర్ చిత్రబృందంతో చెప్పినట్టు సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఈ విషయం గురించి తన భార్యాపిల్లలకు మాత్రం తారక్ చెప్పలేదట.

# శంకరవరప్రసాద్ నుండి సెకెండ్ సింగిల్



డాన్స్, మాస్ అప్పీల్, యాక్షన్ అంశాల్లోనే కాదు.. నవ్వించడంలోనూ చిరంజీవి దిట్టే. ఆయన కామెడీని ఇష్టపడే వాళ్లు తెలుగు రాష్ట్రాల్లో కోకొల్లలు. వారందరికోసం కాస్త గ్యాప్ తీసుకొని కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేశారు చిరంజీవి. ఆ సినిమానే 'మన శంకర వరప్రసాద్‌గారు'. పైగా ఈ తరహా సినిమాలు తీయడంలో సిద్ధహస్తుడైన అనిల్ రావిపూడి దర్శకుడు కావడంతో ఈ సినిమాపై అంచనాలు అంబరాన్ని తాకాయి. సంక్రాంతికి సినిమా విడుదల కానున్నది. అందుకే ప్రమోషన్స్‌లో మేకర్స్ వేగం పెంచారు. ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్ల' పాట పెద్ద హిట్. ఈ ఆదివారం మరో పాటని విడుదల చేశారు. ఈ పాట సాకీతో మొదలైంది. శంకరవరప్రసాద్ గెటప్పులో ట్రెడిషనల్ లుక్‌తో ఉన్న చిరంజీవి పడవలో వెళుతూ.. 'శశిరేఖా.. ఓమాట చెప్పాలి..' అనడం.. 'ఓ ప్రసాదూ.. మోమాటాల్లేకుండా.. చెప్పేసెయ్.. ఏమీకాదూ..' అని రాగయుక్తంగా నయనతార బదులివ్వడంతో పాట మొదలైంది. ఇక అక్కడ్నుంచి భీమ్స్ మార్క్ బీట్‌తో హుషారుగా పాట సాగింది. 'ఓ శశిరేఖా.. నీ చుట్టూ బిలియన్స్.. నావన్నీ ఈఎమ్ఐసూ..' అంటూ ఆధునిక సాహిత్యంతో అనంత శ్రీరామ్ పాట రాయగా, భీమ్స్ సిసిరోలియో స్వరపరచి, మధుప్రియతో కలిసి పాడారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ, చిరంజీవి, నయనతార జోడి కెమిస్ట్రీ ఈపాటకు నిండుదనాన్ని తెచ్చాయి. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సమర్పణ: శ్రీమతి అర్చన, నిర్మాతలు: సాహు గారపాటి, సుస్మిత కొణిదెల.

# 'అన్నగారు వస్తారు' ఈ నెల 12న విడుదల




కోలీవుడ్ అగ్రహీరో కార్తి కథానాయకుడిగా తమిళంలో రూపొందిన 'వా వాతియార్' సినిమా తెలుగులో 'అన్నగారు వస్తారు' పేరుతో ఈ నెల 12న విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఆదివారం ఈ సినిమా నుంచి ఓ పాటను మేకర్స్ విడుదల చేశారు. 'అలాపిక్కే ఉమ్మక్..' అంటూ సాగే ఈ పాటను రాకేందుమౌళి రాయగా, సంతోష్ నారాయణన్ స్వరపరచి, ఆలపించారు. ఇక ఈ పాట సాహిత్యం విషయానికొస్తే.. 'వలయ అహ్ కలయ.. గోలయ్యా.. జై బాలయ్యా.. కలలే వలరా.. గురువా నా మాటే వినరా..' అంటూ చిత్రమైన లిరిక్స్‌తో పాట సాగింది. కార్తి ఎనర్జిటిక్ స్టెప్స్ ఈ పాటకు హైలైట్. ఇప్పటికే విడుదలైన 'అన్నగారు వస్తారు' సాంగ్‌కి మంచి స్పందన వస్తున్నదని, ఈ పాట కూడా తప్పకుండా అందరికీ నచ్చుతుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. కృతిశెట్టి కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సత్యరాజ్, మధుర్ మిట్టల్, ఆనంద్‌రాజ్, రాజ్‌కిరణ్, శిల్పా మంజునాథ్ ఇతర పాత్రధారులు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో కె.ఇ.జ్ఞానవేల్‌రాజా ఈ చిత్రాన్ని నిర్మించారు.

# జోడీ కుదిరిందా?



నటుడిగా విజయ్ సేతుపతి వైవిధ్యమైన పాత్రలు చేస్తుంటారు. నటిగా సాయి పల్లవి ఎంచుకునే పాత్రలు ఎంత వైవిధ్యంగా ఉంటాయో తెలిసిందే. ఇలా విభిన్న పాత్రల్లో మెప్పిస్తున్న ఈ ఇద్దరి జోడీ ఒక సినిమాకి కుదిరిందని చెన్నై అంటున్న మాట. అది కూడా మణిరత్నం దర్శకత్వంలో అని ప్రచారం జరుగుతోంది. ఇది ప్రేమకథా చిత్రం అని సమాచారం. విజయ్ సేతుపతి %-% సాయి పల్లవి ఈ చిత్రంలో నటించడానికి అంగీకారం తెలిపారట. జనవరిలో ఈ సినిమాని అధికారికంగా ప్రకటించి, షూటింగ్‌ని ఏప్రిల్‌లో ప్రారంభిస్తారట. ఒకవేళ మణిరత్నం దర్శకత్వంలో విజయ్ సేతుపతి %-% సాయి పల్లవి నటించనున్నారనే వార్త నిజమైతే... 'నవాబ్' తర్వాత ఆయన దర్శకత్వంలో విజయ్ సేతుపతికి ఇది రెండో చిత్రం అవుతుంది. మణిరత్నం డైరెక్షన్‌లో సాయి పల్లవికి ఇది తొలి చిత్రం అవుతుంది.

# ది రిటర్న్ ఆఫ్ పడయప్ప




పాతికేళ్ల తర్వాత 'పడయప్ప' తిరిగి రానున్నాడు. రజనీకాంత్ హీరోగా, శివాజీ గణేశన్, రమ్యకృష్ణ, సౌందర్య, అబ్బాస్ ప్రధాన పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'పడయప్ప' (తెలుగులో 'నరసింహా'). కేఎస్ రవికుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 1999లో విడుదలై, బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమా ఈ నెల 12న రీ%-% రిలీజ్ కానుంది. డిసెంబరు 12న రజనీకాంత్ పుట్టినరోజు అనే విషయం తెలిసిందే. ఇక నటుడిగా రజనీకాంత్ యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 'పడయప్ప' సినిమాను డిసెంబరు 12న రీ రిలీజ్ చేస్తున్నట్లుగా ఆయన కుమార్తె, దర్శకురాలు సౌందర్య రజనీకాంత్ 'ఎక్స్' వేదికగా స్పష్టం చేస్తూ, 'ది రిటర్న్ ఆఫ్ పడయప్ప' అంటూ ఓ వీడియోను షేర్ చేశారు. 'పడయప్ప' సినిమాలోని తన ట్రేడ్ మార్క్ స్టైల్‌ను రజనీకాంత్ రీ క్రియేట్ చేసిన సీన్ ఈ వీడియోలో కనిపిస్తోంది.



# మెడికల్ మాఫియాపై వెబ్‌సిరీస్

వైద్య రంగంలో చాలా అవకతవకలు జరుగుతుంటాయి. వాటిపై ఇప్పటికే పలు సినిమాలు వచ్చాయి. అప్పుడప్పుడు వస్తూనే ఉంటాయి. ఇప్పుడు ఇదే కాన్సెప్ట్‌పై ఓ వెబ్ సిరీస్ తీశారు. అదే 'ఫార్మా'. మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ.. లీడ్ రోల్ చేశాడు. ఇతడు 'ప్రేమమ్' హీరోగా దక్షిణాది ప్రేక్షకులకు పరిచయమే. ఈ సిరీస్ ఇప్పుడు స్ట్రీమింగ్‌కి సిద్ధమైంది. ఈ మేరకు ట్రైలర్ రిలీజ్ చేయగా అది ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తోంది. నివిన్ పౌలీ, శ్రుతి రామచంద్రన్, రజిత్ కపూర్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించిన 'ఫార్మా' వెబ్ సిరీస్.. వచ్చే శుక్రవారం (డిసెంబరు 19) నుంచి హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, బెంగాలీ, మరాఠీ భాషల్లో అందుబాటులోకి రానుంది. పీఏ అరుణ్ ఈ సిరీస్‌కి దర్శకత్వం వహించారు. ట్రైలర్ బట్టి చూస్తే.. ఓ ఫార్మా కంపెనీలో కేపీ వినోద్(నివిన్ పౌలీ), మెడికల్ రిప్రెజెంటివ్‌గా చేరతాడు. ప్రారంభంలో సేల్స్ చేయలేకపోతాడు. టార్గెట్స్ అస్సలు సాధించలేకపోతాడు. దీంతో విమర్శలు, అవమానాలు ఎదుర్కొంటాడు. తర్వాత ఈ ఉద్యోగంలో నిలదొక్కుకుంటాడు. 'కైడోక్సిన్' అనే మెడిసన్ సేల్ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంటాడు. అయితే ఈ మందు ఎంత ప్రమాదం అనే విషయాన్ని తెలుసుకుంటాడు. దీంతో వినోద్.. అతడి సంస్థపై తిరగబడతాడు? తర్వాతా ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. ఎలానూ తెలుగులోనూ స్ట్రీమింగ్‌కి రాబోతుంది కాబట్టి ఈ జానర్ ఆసక్తి ఉంటే ఓ లుక్కేయండి.